క్లుప్తంగా

కేయూలో ఎన్ఎస్ఎస్ శిబిరం



కేయూ క్యాంపస్: హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవాపథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్ -1 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం.రాంబాబు ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలో ప్రత్యేక శిబిరం ఆదివారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పద్మాక్షి మహిళా హాస్టల్ నుంచి వీసీ లాడ్జ్ వరకు శ్రమదానం చేశారు. పరిసరాలను శుభ్రం చేసి చెత్తాచెదారాన్ని తొలగించారు. మహిళా హాస్టల్ జాయింట్ డైరెక్టర్ సుమలత పాల్గొని శ్రమదానం చేస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లను అభినందించారు. న్యాక్ టీం ఈనెల 25, 26, 27 తేదీల్లో యూనివర్సిటీని సందర్శించనున్న నేపథ్యంలో ప్రత్యేక శిబిరాన్ని కొనసాగిస్తున్నారు. కార్యక్రమంలో సీనియర్ వలంటీర్లు రత్నాకర్, ప్రదీప్, వివేక్, ప్రకాశ్, చైతన్య, శివ, నరేందర్, పవన్, సమీక్ష, అంజలి పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలి



హన్మకొండ: చెరువు శిఖంలో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలివ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు టి.ఉప్పలయ్య కోరారు. ఈమేరకు చెరువు శిఖం, ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని జీవిస్తున్న పేదలకు జీఓ నంబర్ 58 ప్రకారం ఇళ్ల పట్టాలివ్వాలని సీఎం కేసీఆర్‌ను ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందించిన క్రమంలో హనుమకొండలోని గోపాల్‌పూర్‌లో గుడిసెవాసులు చీఫ్‌విప్‌కు ఆదివారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పలయ్య మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వీరన్న, వల్లపు లింగమూర్తి, వల్లెపు రాజు, ఎస్.రాజేష్, చెట్లపల్లి లక్ష్మి, మురళి, సుజాత పాల్గొన్నారు.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్



కాజీపేట రూరల్: ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ -2వ విడతను పురస్కరించుకొని కాజీపేట రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్ ప్రాంగణంలో మహిళా కార్మికులకు ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. అలాగే, వందేభారత్ రైళ్లపై దాడి చేయడం వల్ల రైలు బోగీల్లోని ప్రయాణికులకు గాయాలు కావడం లాంటి సంఘటనలపై జరిగే ప్రాణ నష్టాలపై రైల్వే ఉద్యోగి శేఖర్ బృందం నటీనటులు ఎస్కె.అన్వర్, సన, రవికిరణ్, రుద్రేష్‌కుమార్, ప్రభాకర్, మీనాక్షి, శ్రీను, మేరి క్యాథరిన్, శ్రావణి, ఆంజనేయులు ప్రదర్శించిన నూకట్ నాటక ప్రదర్శన ఆకట్టుకుంది. రైల్వే ఏడీఈఈ సి.రాజుమోహన్, మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ జోన్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ సెక్రటరీ దేవులపల్లి రాఘవేందర్, జాయింట్ సెక్రటరీ ఎం.రాజయ్య, ట్రెజరర్ జి.రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి



కేయూ క్యాంపస్: తెలంగాణలోని అన్ని యూనివర్సిటీల్లో పనిచేస్తున్న 1,335 మంది కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజేషన్ చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ బాధ్యులు కోరారు. ఈమేరకు ఖమ్మంలో సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూనంనేని సాంబశివరావును ఆదివారం కలిసి వినతిపత్రం అందజేశారు. కాంట్రాక్టు లెక్చరర్లకు సీపీఐ సంపూర్ణ మద్దతు తెలపాలని ఆయనను కోరినట్లు జేఏసీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ కన్వీనర్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్, బాధ్యులు డాక్టర్ నర్సింహరావు, డాక్టర్ గోపి, డాక్టర్ శ్యాంబాబు, పేరెల్లి కోటి, శ్రీనివాస్, మధు తదితరులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం.. తెలంగాణ

ఖిలా వరంగల్: అమరుల త్యాగాలు, పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణను బ్రహ్మాండగా అభివృద్ధి చేసుకొని దేశానికే ఆదర్శంగా నిలిచామని మాజీ పార్లమెంట్ సభ్యుడు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపెల్లి వినోద్‌కుమార్ అన్నారు. ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్‌లో తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అధ్యక్షతన 36, 37, 38 డివిజన్ల కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం రాత్రి జరిగింది. కార్యక్రమంలో మేయర్ సుధారాణి, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ సుల్తానా, కార్పొరేటర్లు బైరబోయిన ఉమ, వేల్పుగొండ సువర్ణ, మరుపెల్లి రవి, దిడ్డి కుమారస్వామి, సిద్దం రాజు, ముస్కమల్ల అరుణ, బీఆర్ఎస్ నాయకులు దామోదర్, బిల్లా శ్రీకాంత్, నాగపూరి కల్పన, రాజేందర్, సుధాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీకి నివాళి

ఎంజీఎం కూడలిలో రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు



హనుమకొండ డీసీసీ భవన్‌లో..



భారత మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ వర్ధంతిని నగరవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ, వరంగల్ డీసీసీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్



మడికొండ చౌరస్తాలో..



కాజీపేట చౌరస్తాలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు



కాశిబుగ్గ జంక్షన్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

కడిపికొండ స్థల సమస్య పరిష్కరిస్తా..

హన్మకొండ అర్బన్: టీఎన్జీవోస్‌కు ప్రభుత్వం కడిపికొండలో కేటాయించిన స్థల వివాదం పరిష్కరించి వారికి అప్పగించేందుకు కృషి చేస్తామని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ హామీ ఇచ్చారు. కలెక్టరేట్‌లోని టీజీవోస్ భవన్‌లో ఆదివారం జరిగిన ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా చీఫ్‌విప్ పాల్గొని మాట్లాడుతూ కడిపికొండ స్థల వివాదంపై ఉద్యోగులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం ఎంతో కీలకమన్నారు. వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎప్పుడు సానుకూలంగా ఉంటుందన్నారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ కడిపికొండ స్థల విషయంలో వెనక్కి తగ్గేది లేదని తేల్చి చెప్పారు. తెలంగాణ గెజిటెడ్ అధికారు సంఘం ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ అన్నమనేని జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం కడిపికొండ స్థలం వివాదం పరిష్కరిస్తుందని ఉద్యోగులకు నమ్మకం ఉందని చెప్పారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్‌కిషన్, బూరుగు రవి, హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు, పెన్షనర్ల సంఘం బాధ్యుడు గోవర్దన్, యూనివర్సిటీ ఉద్యోగ సంఘాల నేత పుల్ల శ్రీనివాస్, నాయకులు పుల్లూరు వేణుగోపాల్, పనికెల రాజేష్, ప్రవీణ్, ఫణికుమార్, డాక్టర్ ప్రవీణ్, రాజేష్, శ్యామ్‌సుందర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్

హెచ్ఐవీ మృతులకు నివాళి



హన్మకొండ చౌరస్తా: హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధితో మృతిచెందిన వారి స్మృత్యార్థం ఆదివారం రాత్రి కొవ్వొత్తులతో సంస్మరణ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి ఆదేశాలతో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, హెచ్ఐవీ, ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థల సంయుక్తంగా ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని హనుమకొండ డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు జెండా ఊపి ప్రారంభించగా, సంబంధిత అధికారులు వైద్యులు నవీన్ కుమార్, మదన్‌మోహన్‌రావు, యాకూబ్‌పాషా, అశోక్‌రెడ్డి, కమలాకర్, రమేష్ పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు.. అండగా ఉంటా..

న్యూశాయంపేట: అకాల వర్షంతో నష్టపోయిన బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని, ఎవరూ అధైర్యపడొద్దని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ భరోసా కల్పించారు. నగరంలోని 36వ డివిజన్ చింతల్‌లోని పలు కాలనీల్లో శనివారం సాయంత్రం అకాల వాన, ఈదురు గాలులకు దెబ్బతిన్న ఇళ్లను డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్‌తో కలిసి ఎమ్మెల్యే ఆదివారం పర్యటించారు. ఇళ్లు కూలి గాయాలైన వారిని పరామర్శించారు. ధ్వంసమైన ప్రతి ఇంటికి వ్యక్తిగతంగా ఆర్థిక సాయం అందించారు. సుమారు 200 కుటుంబాలు అకాల వర్షంతో నష్టపోయాయని చెప్పారు. వారందరికి ప్రభుత్వం తరఫున సాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు మర్రి శ్రీనివాస్, రమేష్, అనిల్ పాల్గొన్నారు.



బాధితురాలిని ఓదార్చుతున్న ఎమ్మెల్యే నరేందర్

బాధిత కుటుంబాలను ఆదుకోవాలి



కాశిబుగ్గ: బాధితులతో మాట్లాడుతున్న నాయకులు



ఆర్థికసాయం అందజేస్తున్న మహేష్

కాశిబుగ్గ: వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలో శనివారం సాయంత్రం కురిసిన అకాల వర్షాలకు కూలిన ఇళ్ల బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి కోరారు. గాంధీనగర్‌లోని బాధిత కుటుంబాలను ఆయన ఆదివారం పరామర్శించారు. అనంతరం రవి మాట్లాడుతూ వర్షాలతో లక్షలాది మంది రైతులు తమ పంటలను కూడా కోల్పోయారని గుర్తుచేశారు. అకాల వర్షాల కారణంగా చాలా మంది పేదలు నిరాశ్రయులయ్యారని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు అశోక్, యాకూబ్, ప్రభాకర్, రమ, విమల పాల్గొన్నారు.

ఖిలా వరంగల్: అకాల వర్షంతో ఇళ్లుకూలి రోడ్డు మీద పడిన బాధితులకు ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బీజేపీ ఓబీసీ మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందిమల్ల మహేష్ డిమాండ్ చేశారు. శనివారం కురిసిన అకాల వర్షంతో 37వ డివిజన్ ఖిలా వరంగల్ తూర్పుకోటలో పలు ఇళ్లు నేలకూలి, రేకులు లేచి నిరాశ్రయులైన బాధితులను మహేష్ ఆదివారం పరామర్శించి రూ.3 వేలు అందజేశారు. అమర్‌నాథ్, కిషోర్, సతీష్, అనిల్, అమృత్, వీరేశం, ఏసీరెడ్డి రంజిత్, హస్తిక్ పాల్గొన్నారు.

వెలమల సంక్షేమానికి కృషి

కాజీపేట అర్బన్: ప్రభుత్వపరంగా వెలమల సంక్షేమానికి కృషి చేస్తానని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. హనుమకొండ హంటర్‌రోడ్డులో ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం 28వ వార్షికోత్సవ సమావేశం ఆదివారం జరిగింది. ముఖ్యఅతిథిగా మంత్రి దయాకర్‌రావు పాల్గొని మాట్లాడారు. ఓసీలకు కల్పించిన 10శాతం రిజర్వేషన్లలో వెలమలకు కూడా మేలు జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పేరాల మధుసూదన్‌రావు, శ్యామ్‌సుందర్‌రావు, ప్రభాకర్‌రావు, సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి దయాకర్‌రావు

సంక్షిప్తంగా

మారోజు వీరన్న ఆశయ సాధనకు పోరాటం

హన్మకొండ చౌరస్తా: బహుజన రాజ్యాధికారం కోసం అలుపెరగని పోరాటాలు సాగించిన మారోజు వీరన్న ఆశయాల సాధనకు తామంతా కలిసి పోరాడాలని సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సాంబయ్య యాదవ్ పిలుపునిచ్చారు. హనుమకొండలోని వేదిక కార్యాలయంలో మారోజు వీరన్న వర్ధంతి సభను ఆదివారం నిర్వహించారు. న్యాయవేదిక హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దామెరుప్పుల శంకర్ అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్యఅతిథిగా సాంబయ్య యాదవ్ హాజరయ్యారు. ముందుగా వీరన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మంద కుమార్‌మాదిగ, తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్ధబోయిన లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ కూరాకుల భారతి, పలు ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదం

హన్మకొండ: ఆత్మరక్షణకు కరాటే ఎంతగానో దోహదపడుతుందని సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ జి.మథ్యాస్ రెడ్డి, ఓరుగల్లు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.శ్రీధర్‌రావు అన్నారు. హనుమకొండ హౌసింగ్ బోర్డుకాలనీలోని సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్‌లో ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరాటే మాస్టర్లు, రెఫరీలు, జడ్జీల ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి సెమినార్ ఆదివారం జరిగింది. జి.మథాస్‌రెడ్డి, పి.శ్రీధర్ జ్యోతిప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ కరాటే రెఫరీ కమిషన్ చైర్మన్ కియోషి, ఎం.డి.జహంగీర్, సెయింట్ పీటర్స్ స్కూల్ చైర్మన్ గోపు జోజిరెడ్డి, డైరెక్టర్ గోపు సునీతారెడ్డి, కరాటే మాస్టర్లు ఐ.రామ్మోహన్, ఎండీ.సలీం, ఎస్.భరత్, ఎండీ.అన్వర్, బి.సంతోష్, హనుమకొండ బార్ అసోసియేషన్ ఈసీ మెంబర్లు బి.అనిల్, ఎస్.రమేష్ పాల్గొన్నారు.

పిల్లల్లోని కళలను వెలికితీయాలి

హన్మకొండ చౌరస్తా: పిల్లలలో కళలను గుర్తించి శిక్షణ అందించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ అజీజ్‌ఖాన్ సూచించారు. హనుమకొండలోని పబ్లిక్‌గార్డెన్‌లో సాగంటీస్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలను ఆదివారం నిర్వహించారు. డ్రాయింగ్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా అజీజ్‌ఖాన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగున్న సృజనాత్మకతను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు తోడ్పడుతాయని అన్నారు. సాగంటీస్ అకాడమీ నిర్వాహకులను అభినందించారు. అకాడమీ డైరెక్టర్ సాగంటి మంజుల మాట్లాడుతూ సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో బాలబాలికలకు సేవ్ ద ఎర్త్, స్వచ్ఛ భారత్, అమ్మప్రేమ అంశాలపై పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. అకాడమీ ముఖ్య సలహాదారుడు నిమ్మల శ్రీనివాస్, రిటైర్డ్ డ్రాయింగ్ టీచర్లు కుమారస్వామి, శ్యామ్, చంద్రశేఖర్, పరమేశ్వరి, రమేష్, సంజన పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక వికాసం

హసన్‌పర్తి: క్రీడలతో మానసిక వికాసం చేకూరుతోందని రైతుబంధు సమితి జిల్లా కార్యవర్గ సభ్యుడు సంగాల విక్టర్‌బాబు అన్నారు. నగరంలోని భీమారంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గడ్డం రమేష్, నేతాజీ యూత్ అసోసియేషన్ల ప్రతినిధులు రాయకంటి సుభాష్, కిషన్, సంగాల రాజు, కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

గౌడ కులస్తులు సంఘటితం కావాలి



ఖిలా వరంగల్: గౌడ కులస్తుల ఐక్యంగా ఉండాలని, సంఘటితంతోనే హక్కులను సాధించుకోవచ్చని గోపా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బైరి లక్ష్మీనారాయణ సూచించారు. ఈమేరకు శంభునిపేట గణేష్‌నగర్‌లో ఊటుకూరి అశోక్‌గౌడ్ అధ్యక్షతన గౌడ సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. కార్పొరేటర్ పోశాల పద్మ, స్వామి, కుమారస్వామి, లక్ష్మీనారాయణ, సాంబయ్య, మదూరు సోమయ్య, కోటగిరి వీరన్న, కొయ్యడి రవి, జక్కుల మధుగౌడ్, విజయ్‌కుమార్, కోశాధికారి గణేష్ పాల్గొన్నారు.

విచారణ చేపట్టాలి

కాజీపేట: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న అవినీతిపై అధికారులు విచారణ చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ డిమాండ్ చేశారు. సోమిడిలోని కొనుగోలు కేంద్రాన్ని బీజేపీ కార్యకర్తలతో కలిసి ఆమె ఆదివారం పరిశీలించారు. క్షేత్రస్థాయిలో కొనుగోలు సిబ్బందితో ఎదురవుతున్న ఇబ్బందులపై రైతులతో చర్చించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చిర్ర నర్సింగ్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామి, భగవాన్‌దాస్ ఉపాధ్యాయ, సుంచు మణిశంకర్, ప్రశాంత్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

హన్మకొండ చౌరస్తా: హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గార్డెన్‌లోని టౌన్‌హాల్ వద్ద ఆదివారం ఉదయం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి వాకర్ల నుంచి విశేష స్పందన లభించింది. వాకర్స్ ఇంటర్నేషనల్ -303 రీజినల్ కౌన్సిలర్ తడక కుమారస్వామి ముఖ్యఅతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురికి డాక్టర్ శిరీష వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో పబ్లిక్ గార్డెన్ వాకర్స్ సంఘం అధ్యక్షుడు తక్కళ్లపల్లి శ్రీనివాస్, బాధ్యులు కుమారస్వామి, విజయ్‌కుమార్, గాంధీ, చంద్రమౌళి, జ్యోతిరెడ్డి, రవికుమార్ పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో ఉచిత వైద్య శిబిరం

హన్మకొండ: హనుమకొండ గాంధీనగర్‌లో కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చెరుకు రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరాన్ని 57వ డివిజన్ కార్పొరేటర్ నల్ల స్వరూపరాణి ప్రారంభించి మాట్లాడారు. పలువురికి డాక్టర్ ప్రణీత వైద్య పరీక్షలు నిర్వహించి సూచనలు చేశారు. కార్యక్రమంలో మల్లారెడ్డి, సట్ల సత్తయ్య, సంపత్, తిరుపతిరెడ్డి, సమ్మిరెడ్డి, నర్సింహ్మరెడ్డి, యాదగిరి, వెంకటేశ్వరరావు, నారాయణరెడ్డి, అశోక్, వీరేందర్, దినకర్, శ్రీనివాస్ రెడ్డి, భాష, బత్తిని శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

హసన్‌పర్తిలో..

హసన్‌పర్తి: కీళ్ల మార్పిడి, తుంటి మార్పిడి సమస్యలపై హసన్‌పర్తి మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకర ఆస్పత్రి రోబోటిక్ కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ అభిషేక్ బర్లీ పాల్గొని రోగులను పరీక్షించి సూచనలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారపల్లి రాంచంద్రారెడ్డి, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికి పరపతి సంఘాలు దోహదం

ఖిలా వరంగల్: పేదల అభివృద్ధి, సంక్షేమానికి పరపతి సంఘాలు దోహదపడుతాయని, ప్రతీ సభ్యుడు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి పాటుపడాలని అన్నపూర్ణ పరపతి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బిట్ల సుధాకర్, బండి కోటేశ్వర్‌రావు సూచించారు. ఈమేరకు వరంగల్ ఫోర్ట్‌రోడ్డు ఏకశిలనగర్‌లోని అన్నపూర్ణ పరపతి సంఘం భవనంలో సంఘ కోశాధికారి సాంబయ్య అధ్యక్షతన ఆదివారం సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడారు. సంఘంలో మొత్తం 880 మంది సభ్యులు ఉన్నారని, ప్రతి సభ్యుడికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో భూములు కొనుగోలు చేసి ఖాళీ ప్లాట్లను అందజేసినట్లు వివరించారు. అనంతరం సంఘ వార్షిక లావాదేవీల పట్టికను కార్యదర్శి బండి కోటేశ్వర్ రావు ప్రవేశ పెట్టగా ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో సంఘ ప్రతినిధులు వలుస రాజమల్లు, కత్తి కుమారస్వామి, తోట చందర్‌రావు, వాసం రమేష్, మాచన శ్రీధర్, బత్తిని వీరభద్రయ్య, పెంచాల నర్సయ్య, బండి నర్సింహారాము, మాజీ కార్పొరేటర్ దామోదర్‌యాదవ్ పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం ఎన్నిక

హసన్‌పర్తి: మున్నూరుకాపు సంఘం ఒకటవ డివిజన్ అధ్యక్షుడిగా ఎర్రగట్టు గుట్ట ప్రాంతానికి చెందిన తోట నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా బోనాల కిషన్, నరేడ్ల శ్రీధర్, ఉపాధ్యక్షులుగా చింతల రవీందర్, బండారి రమేష్, మంద రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా గండ్రాతి రాంబాబు, కోశాధికారిగా ఆకుల కిరణ్, సహాయ కోశాధికారిగా తుల బాబు, జాయింట్ సెక్రటరీలుగా కత్తెరశాల ప్రశాంత్, గండ్రాతి వెంకటేశ్వర్లు, కార్యదర్శులుగా చింతల నాగరాజు, పేరం సురేందర్, ఆర్గనైజర్ సెక్రటరీలుగా ఆకుల వినయ్, కోడెల ప్రవీణ్‌తో పాటు మరో నలుగురిని కార్యవర్గ సభ్యులుగా, మరో ముగ్గురిని గౌరవ సలహాదారులుగా ఎన్నుకున్నట్లు పశ్చిమ నియోజవర్గ కోఆర్డినేటర్ రవికుమార్ ప్రకటించారు.

వచ్చే ఎన్నికల్లో ప్రభుదేవా పోటీ

కాజీపేట: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి తన తనయుడు ప్రభుదేవాను ప్రజల ఆశీస్సులతో ఎన్నికల బరిలో నిలపాలని భావిస్తున్నట్లు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాజారపు ప్రతాప్ ప్రకటించారు. కాజీపేట 61వ డివిజన్ సిద్ధార్థనగర్ కాలనీలో రాజారపు ప్రతాప్ ఇంట్లో ఆదివారం రాత్రి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రతాప్ యువసేన సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, గొనెల శ్రీనివాస్, ఎంపీ.మల్లిక్, రమేష్, శంకర్, యమడాల అనుకాంత్ పాల్గొన్నారు.

పద్మశాలీల సంక్షేమానికి కృషి

ఖిలా వరంగల్: పద్మశాలి పరపతి సంఘం సభ్యుల సంక్షేమానికి మరింతగా కృషి చేస్తానని సంఘం అధ్యక్షుడు వద్నాల మల్లయ్య, సంఘ ప్రతినిధి బుదారపు భాస్కర్ అన్నారు. ఈమేరకు వరంగల్ 34వ డివిజన్ శివనగర్‌లోని పద్మశాలి భవనంలో భాస్కర్ అధ్యక్షతన ఆదివారం రాత్రి జరిగిన పద్మశాలి పరస్పర సహాయ సహకార పరపతి సంఘం 46వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.